
పాఠకులకు దీపావళి హాస్యపు కానుక



# త్వరలో విడుదల!

నవరస నవనవోన్మేష విచిత్ర సచిత్ర వారపత్రిక!

ఈనాడే మీ కాపీలు రిజర్వు చేసుకోండి

అయితే

ఈ రంగురంగుల వైభోగాల వారపత్రికారాజము విడుదలయ్యే ముందు

## కావలెను

ఒక సంపాదకోత్తముడు, ముగ్గురు ఉపసంపాదకులు, నలుగురు ఆర్టిస్టులు (అనగా కళాకారులు కాదు పేజీ మేకర్లు)

కనీసార్హతలు

**1.** సంపాదకుని వయస్సు 15 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు ఉండవచ్చును. పదవ తరగతి నుంచి పి.హెచ్.డి వరకు ఏమియైనను చదివి యుండవచ్చును. చదువకపోయినను బెంగపడనవసరం లేదు. సంతకము చేయుట, నమ్రతగా మాట్లాడుట, ఎదురు సమాధానము చెప్పకుండుట, సంపాదకీయము ఎవరు వ్రాసినను ఆమోదించుట సంపాదకునికి అనివార్య లక్షణాలు.

**2.** ఉపసంపాదకుల వయస్సు ఎంతైనను బాధపడనవసరం లేదు. వీరికి చదువను, వ్రాయను వచ్చి యుండవలెను. అనువాదాలు చేసేవారు మాత్రమే అర్హులు. స్వంత రచనలు చేయువారు దరఖాస్తు పెట్టుకోనవసరం లేదు. వినయ విధేయతలు ముఖ్యార్హతలు.

**3.** పేజీ మేకర్లకు జిగురుతో కాగితవ సంటించుట బాగుగా వచ్చియుండవలెను. తక్కిన అర్హతల ఏమీలేవు.

## పెద్ద కథ

పై అర్హతలు కలవారు పదిరోజులలోగా ఈ క్రింది చిరునామాకు వచ్చి మేనేజింగ్ డైరెక్టరును కలునుకోవలెను. మీరెంత త్వరగా కలుసుకుంటే అంత....

త్వరలో విడుదల

నవరస నవనవోన్మేష విచిత్ర సచిత్ర వారపత్రిక....

ఈ వారాపార ప్రకటన అనేక దినపత్రికల్లో వరసగా మూడు రోజులపాటు వచ్చింది. అర్హతలు కలవాళ్లందరూ బట్టలు ఇస్త్రీ చేసుకున్నారు. నిలువుటద్దం ముందు నిలబడి వినమ్రంగా మాట్లాడ్డం ప్రాక్టీసు చేశారు. చిత్తు కాగితాలపై సంతకాలు అభ్యాసం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్‌కు కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు చేరాయి.

**2**

ఆరోజే ఇంటర్వ్యూ. తన ఆస్తినీ, పక్కింటాయన సేవింగ్స్‌నూ, ఎదిరింటాయన బామ్మర్ది కష్టార్జితాన్నీ కూడగట్టి పెడుతున్న సచిత్ర విచిత్ర వారపత్రిక, మేనేజింగ్ డైరెక్టర్ గుణశేఖరరావు కాలుమీద కాలేసుకుని కూర్చుని, టేబిల్ మీద ఉన్న సిగరెట్టు పాకెట్టుకేసి తమకంగా చూస్తున్నాడు.

"ఇప్పుడెవరూ లేరుకదా. ఓ పట్టు పట్టండి" బామ్మర్ది కష్టార్జితాన్ని వాటాగా పెట్టిన వీరభద్రమూర్తి అన్నాడు.

"అమ్మో వద్దు. మన పత్రిక పరిశుభ్రంగా, దుమ్ము, ధూళి, పొగ లేకుండా ఉండాలి. మేనేజింగ్ డైరెక్టర్ సిగరెట్ కాలిస్తే ఇక ఎడిటర్ పేపర్నే తగలెట్టేస్తాడు."

ఇంటర్వ్యూ బోర్డులో ఉన్న తక్కిన ఇద్దరు లోపలికి రావడంతో వీరి సంభాషణ ఆగిపోయింది.

ఇంటర్వ్యూ ప్రారంభమైంది. సంపాదకోత్తముల ఇంటర్వ్యూలో మొదటి అభ్యర్థి ధోవతీ, లాల్చీ, కండువాతో, కళ్లద్దాలతో, హుందాగా నడుస్తూ లోపలికి వెళ్లాడు.

"మీ పేరు?"

"సోమేశ్వర శర్మండీ"

"వయసు?"

"42 ఏళ్లండీ"

"పత్రికా సంపాదకత్వంలో అనుభవం?"

"నేనిందాక ఎన్నడూ పత్రికలు చదవలేదండి. నాది వ్యవసాయం అయినా మీరు అనుభవం అడగలేదు కదండీ."

"ప్రశ్నలు మేము వేస్తాం. మీరు జవాబులు చెప్పండి." వీరభద్రమూర్తి కసురుకున్నాడు. "ఊ.... చదవనూ, వ్రాయనూ వచ్చా?"

"వచ్చుండి. పదో తరగతిదాకా చ ...వినా. సంతకమెట్టడం కూడా వచ్చు."

"గుడ్. మీరిక వెళ్లవచ్చు."

అతను వెళ్లిపోయాక. గుణశేఖ... వు తలపంకించాడు.

"ఫరవాలేదు. మంచి అభ్యర్థి. కా... వినయం తక్కువ. ఏమం టారు?" తక్కిన ముగ్గురూ ఏకీభవిం...రు.

ఈసారి సూటూ, బూటూ, నల్లక... కోడు లోపలికి వచ్చింది.

"పేరు?"

"డాక్టర్ మహేశ్"

"డాక్టరంటే?"

"ఎకనమిక్స్‌లో పిహెచ్.డి"

ఇంటర్వ్యూ బోర్డు జడుసుకుంది. ఎ... గో గొంతు సవరించుకుంది. చూస్తూ చూస్తూ పిహెచ్.డిని వయన... అడగలేక.

"పత్రికానుభవం ఉందా?"

---

"పత్రికాను భవం ఉందా?

'ఉందండి, పెళ్ళి పత్రిక... రాసే అనుభవం మా బెజవాడలో సంపాదిం...నండి'!"

"'ఝుంఝూమారుతం అంటే ఏమిటండీ'

'అంటే మారుతీ కార్ల ...ంపెనీ తాలూకా దండీ..'"

---

'ఆర్థిక పక్ష పత్రిక' అనే పత్రిక... ఎడిటర్‌గా చేరాను. ప్రసిద్ధ తెలుగు దినపత్రికలకూ, ఒక ఆంగ్ల ...నపత్రికకూ, ఆర్థిక పేజీని రాసేవాణ్ణి నేనే..."

బోర్డు బిక్కచచ్చిపోయింది. పలకరి...వే దిక్కులేక డాక్టర్ మహేశ్ బయటకు వచ్చేశాడు.

గుణశేఖరరావు కర్చీఫ్‌తో మొహ... తుడుచుకుంటూ.

"ఇంత ఆర్థికం వచ్చినవాడు ఎం...శీతం అడుగుతాడో ఏంటో..." అన్నాడు. చాలా పెద్ద ప్రమాదం తపి...యిన ఫీలింగ్‌లో అందరూ నిట్టూర్చారు.

ఇంటర్వ్యూలు జరుగుతూనే ఉన...యి. బోర్డుకు ఎవరూ నచ్చ డంలేదు. పోనీ, భారతదేశం వెన్నెము... అయిన సోమేశ్వరశర్మనే ఎంపిక చేసుకుందామనుకుంటుండ...నన్నగా, పొడుగ్గా, రమణారెడ్డి రెండోజన్మ అవతారంలా వున్న రవిచం...ద లోపలికి వచ్చాడు. రెండు చేతులూ కట్టుకుని నిల్చున్నాడు.

"కూర్చోండి" అని ఎం.డి. గుణశే...ఖర్ అన్నాడు.

"అయ్యయ్యో. పెద్దల ముందు ...ర్చునే అలవాటు లేదండి" అన్నాడు.

"మీ ...యు?"

"రవిచం...ద్ర."

"వయ...స్సు?"

"ముప్ఫై నాలుగు"

"ఏం ...దివారు?"

"సంత...కాలు పెట్టగలను. సంపాదకీయాలు రాయగలనని అనుకునేంత అ...హంభావిని కాను."

"పత్రి... సంపాదకత్వంలో అనుభవం ఉందా?"

"లేదండి. నేనసలు పత్రికలు చదవను."

"రోజు... ఎన్ని గంటలు పనిచేయగలరు?"

"మీరు ...మన్నదాకా"

"ఎప్పు...డు జాయిన్ అవుతారు?" అనుకోకుండా ఆనందంగా అడిగేశాడు ఎం.డి.

"ఇప్పుడే."

బోర్డు పరవశించి పోయింది. "శభాష్. మీరు గంటలో వచ్చి అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకోండి."

రవిచంద్ర ముకుళిత హస్తాలతో వెనక్కి...వెనక్కి నడుచుకుంటూ తలుపుదాకా వెళ్లాడు. ఓ క్షణం ఆగి, ఒక్క ఉదుటు లోపలికి గెంతి, "ఎం.డి. మీరేనా?" అని గుణశేఖర్‌ను అడుగుతూనే, "మీ పాదధూళి శిరసావహించనివ్వండి" అని ఆయన కుడికాలి బొటనవేలు కాస్సేపు పట్టుకుని వదిలేసి, మాయమయ్యాడు.

బోర్డు ...పోయింది.

అదో పెద్ద, చిన్నా కాని గది. ఒక టేబిల్, దానిచుట్టూ నాలుగు కుర్చీలున్నాయి. టేబిల్ మీద కాగితాల్లేని పది ఫైళ్లు, దేశవ్యాప్తంగా వచ్చే వివిధ వారపత్రికలు ఉన్నాయి. టేబిల్‌కు అటువైపు గుణశేఖరరావు బల్లపై తాళంవేస్తూ కూర్చున్నాడు. టేబిల్‌కు ఇటువైపున్న కుర్చీల్లో రవిచంద్ర, వీరభద్రమూర్తి కూర్చొని ఉన్నారు.

గుణశేఖరరావు బల్లపై తాళం ఆగింది.

"ఇప్పటికి పది టీలు తాగారు. పరమ పరిశుద్ధుణ్ణి. నాచేత కూడా టీ తాగించారు. మన పత్రిక ఫార్మాట్ ఈ పద్ధతికి వచ్చేనా, లేదా?"

రవిచంద్ర చేతులు జోడించాడు. "వచ్చేస్తున్నాను సార్. ఈ ఫార్మాట్ ఎలా వుంది వినండి" గొంతు సరిచేసుకున్నాడు. అలా నాలుగు ఫార్మాట్‌లు అయ్యాక ఒకటి అందరికీ నచ్చింది.

"మొదటి పేజీ అడ్వర్టయిజ్‌మెంటు.

రెండో పేజీ సంపాదకీయం

మూడో పేజీ ఉత్తరాలు.

నాల్గో పేజీ పాఠకుల పుట్టిన రోజు ఫోటోలు.

ఐదో పేజీ పాఠకుల వర్ధంతి ఫోటోలు.

6, 7, 8 పేజీల్లో ఒక శృంగార, వీర, కరుణ, అద్భుత ... ఎక్సెట్రా

కథ.

9,10,11 పేజీల్లో పాఠకుల ప్రశ్నలకు సంపాదకుని సమాధానాలు.

ఆ తర్వాత మధ్యలో కొన్ని వ్యాపార ప్రకటనల తర్వాత బీభత్స సీరియల్.

16, 17, 18 పేజీల్లో పాఠకుల లేఖలు.

తర్వాత రెండు పేజీల్లో ఎడిటర్ లేఖలు. అనగా బహుమతుల ప్రకటనలు.

21, 22, 23, 24 పేజీల్లో సినిమా వార్తలు. తారలకు ఇష్టమైన వంటివంటలు ఒక వారం, దుస్తులు మరో వారం. కార్టూన్లూ మూడో వారం పూర్తి కలర్ ఫోటోలతో ఉంటుందన్న మాట. 25, 26 పేజీల్లో 'మీ రోగం కుదురుస్తాం' డాక్టర్ సలహా శీర్షిక. ఆ తర్వాత ఇంకో రక్తం జాలువారే సీరియల్. మరో రెండు కథలు, పది మినీ కవితలు, చివరగా ఈ వారం మీ ఖర్మం".

ఈ ఫార్మాట్ అందరికీ వచ్చింది. 32 పేజీల వారపత్రిక ఆ రోజే రూపుదిద్దుకుంది.

## 3

మొదటి సంచిక స్టాండుల్లో కనిపించగానే జనం ఎగబడి కొనుక్కుంటారనుకున్న గుణశేఖరరావుకు నిరాశ ఎదురైంది. రెండో వారం పత్రిక విడుదలయ్యే నాటికి తన బావమరిది తోడల్లుడి కూతురిచేత నాలుగు, రవిచంద్ర కాబోయే మామగారి తమ్ముడి భార్యచేత రెండు, వీరభద్రమూర్తి అమ్మగారి చేత మూడు ఉత్తరాలు రాయించుకున్నారు.

"మీ పత్రిక అత్యద్భుతంగా ఉంది. కొత్త పత్రిక మార్కెట్‌లోకి వస్తున్నదని తెలిసి ఈ పోటీ ప్రపంచంలో మరో పత్రిక బతగ్గలదా అని అనుకున్నాను. కాని హాట్సాఫ్ టు యూ. ఇంత వినూత్నమైన పత్రిక తెలుగుదేశంలో వెలువడుతుందని ఏనాడూ అనుకోలేదు."

"పత్రిక వండర్ ఫుల్లుగా ఉంది. ఒక్కొక్క పేజీ తిప్పి చూస్తుంటే మా కళ్లను మేమే నమ్మలేక పోయామనుకోండి. ఇన్నినాళ్ల మా కల ఫలించిందనుకున్నాం..."

"మీ పత్రిక ఆంధ్రదేశానికే గర్వకారణము ,కాని పేరుపెట్ట లేదేం?"

ఈ ప్రశ్న కూడా కావాలని అడిగించుకున్నారు గుణశేఖరం. రెండో సంచికలో ఈ ఉత్తరం ప్రచురించి దీనికి జవాబిచ్చారు.

"ఈ వార పత్రిక మాది కాదు, మీది. అసంఖ్యాకులైన మా అభిమానులది." దీనికి జన్మనిచ్చింది మీ అండే. కనుక నామకరణం కూడా మీరే చేయాలి. ఈ మార్చి 21వ తేదీలోగా మీరందరూ వినూత్నమైన పేర్లు పంపాలని కోరుతున్నాం."

సంపాదకుడు.

* * *

దీనికి మాత్రం చాలా వేగంగా చాలా ఉత్తరాలు వచ్చాయి. ఆరోజు రవిచంద్ర, గుణశేఖర్‌రావు, వీరభద్రమూర్తి, గుణశేఖరరావు సతీమణి అంజలీదేవి వీరభద్రమూర్తి కుమార్తె చంద్రిక, అందరూ చెమటోడ్చి ఉత్తరాలు చదివారు.

ఒక్కొక్క ఉత్తరం చదివేకొద్దీ ఇది తక్కిన పత్రికల కుట్రని గుణశేఖరరావుకు అనుమానం వచ్చింది. తను తీసిన ఉత్తరాల్లో పేర్లు చదివాడు.

"చీడ, పురుగు, చీడపురుగు, గొంగళి, కంపు ..." ఇక చదవలేక ఆగిపోయాడు.

"రవిచంద్రగారూ, మీ దగ్గరున్నవి చదవండి."

వణుకుతున్న పెదాలతో, తెల్లబడిన మొహంతో, చెమటతో తడిసిన చేతులతో, రవిచంద్ర చదివాడు.

"పీడ, చెత్త, వాసన, కళంకం, బురద..." భోరుమన్నాడు రవిచంద్ర.

"అలా ఏడుస్తారేంటి? మిమ్మల్ని ఉద్యోగం నుంచి తీసేయంలే. ఇదంతా ఆ పాత వీక్లీల కుట్ర... ఇంతకూ ఒక్క మంచి పేరైనా వచ్చిందా లేదా?" గుణశేఖరరావు అడిగాడు.

వీరభద్రమూర్తి సగర్వంగా నవ్వాడు. "నేను తీయడం, మంచి పేరు రాకపోవడమూనా? చూసుకోండి ... 'ఝుంఝూమారుతం' ఎలా వుంది?

> “ సంపాదకుడంటే ఎవడయ్యా!
> సంపాదించిన జ్ఞానాన్నంతా ఎక్కడా వాడకుండా ఎడిటోరియల్ కోసమే దాచుకునే వాడండీ! ”
>
> • • •
>
> “ మీ పత్రికలో కొత్త సీరియల్ ఏవిటండీ?
> పిచ్చిబాల శిక్ష ఉంది చూశావూ... దాన్ని సంచలన నవలగా మారుస్తున్నాం... ”

ఆ ఉత్తరం వీరభద్రమూర్తి కూతురే రాసిందని తెలియని గుణశేఖరరావు బోలెడు సంతోషించాడు.

"తక్కిన ఉత్తరాలు తీయకండి. ఏ ఉత్తరంలో ఏ తిట్టు వుందో... ఇది దొరికింది కదా చాలు."

ఆ వారమే పత్రికకు 'ఝుంఝూమారుతం' పేరు ఖాయమైంది.

## 4

మరో నెలరోజుల్లోనే పత్రిక పేరును సార్థకం చేసుకుంది. గాలిలో కొట్టుకుపోవడం మొదలుపెట్టింది. 'వారానికోసారి ఇస్తూ, ఇంత బక్క పత్రికనా ఇచ్చేది? ఫాను వేసుకు సోఫాలో కూర్చుంటే ఏ మూలకు పోతుందో ఆ భగవంతుడికే తెలియాలి. ట్రెపీజియం ఆర్టిస్టులా అది ఇట్నుంచి అటూ, అట్నుంచి ఇటూ ఊగుతుంటే పట్టుకోలేక ఛస్తున్నాం ఇక చదవడం. ఎలాగానా?"


ఇలాంటి అభిప్రాయాలు మరి త చక్కని పదజాలంతో, విశేష ణాలతో రోజూ గుణశేఖరరావుకు ఫోన ుద వినిపిస్తున్నాయి. పత్రికలోని పాఠకుల పేజీలో మాత్రం అది 'సా లేని మేటి పత్రిక'గా ప్రశంసలు అందుకుంటూనే ఉంది.

ఈ 'సాటిలేని మేటి' పత్రికను ్రలో వృద్ధి చేయకపోతే మూసు కోవాల్సి వస్తుందని తెలిసిన గుణశే రావు పత్రికను వృద్ధిచేసి తీరు తానని ఒక అమావాస్య రోజున దీక్షతీ ుకున్నారు. మర్నాడే తన స్టాఫ్‌ను (అంటే ఒక సంపాదకుడు, ఇద్దర సబ్ ఎడిటర్లూ, ప్రూఫ్ రీడర్ అరుణాచలం, వీరభద్రమూర్తి) స ావేశపరిచారు.

అందరూ కూర్చోగానే గుణశే రావు గర్జించారు.

"ఊ, చెప్పండి! మన పత్రిక ్యులేషన్ పెరగడం లేదు. ఏం చేద్దాం?"

'పత్రిక మూసేద్దాం' అని సలహా వ్వబోయి తమాయించుకున్నాడు సబ్ ఎడిటర్ మురళి. అతనింతవ ా పనిచేసిన మూడు పత్రికలూ




తలా ఓ మూడునెలలు పనిచేసి మూ పడ్డాయి కనుక. ఈ పరిష్కారం అతనికి చాలా నచ్చింది. కాని గుణ ఖరరావు ఏమంటాడోనని భయ పడ్డాడు.

రవిచంద్ర చేతులు కట్టుకుని ంచుని నించుని, కళ్లనీళ్లు తుడు చుకుంటున్నాడు. ఐదడుగుల 11 అ ుళాలున్న రవిచంద్రను తలెత్తి చూసి చూసి మెడనొప్పి వచ్చిన ణశేఖరరావు

"నీ వినయం తగలెయ్యా! కు ్చుని ఏడువ్" అనడంతో చేతు లుకట్టుకునే కూర్చున్నాడు.

"కొంచెం 'చా' పోస్తే..." గొణిగ ు రెండో సబ్ ఎడిటర్ హైదర్ అలీ.

చాయ్ వచ్చింది.

"ఈ టీ పూర్తయ్యేలోగా ఒక్క ంచి సలహా అయినా నా చెవిని పడాలి" ఘీంకరించారు గుణశేఖ ావు.

గోరువెచ్చగా ఉన్న టీని అంద ా 'ఊఫ్ ఊఫ్' అని ఊదుతూ, అర్థ నిమిషం చొప్పున తాగుతున్నారు. యినా 'ఆల్ గుడ్ థింగ్స్ కమ్ టు ఎన్ ఎండ్' కనుక టీ కూడా అయిపోయింది.

"ఆ ందర్నీ అడ్గకపోతే నన్నడగరాదు సార్?" టీ తెచ్చిన 16 ఏళ్ల కుర్రాడు స్టాండులో గ్లాసులు సర్దుకుంటూ అన్నాడు.

"నీ టీ తాగింది చాలక. నీ సలహాలు కూడానా?" వీరభద్రమూర్తి కసిరాడు.

"పోనీండి సార్ మన పత్రిక బక్కగందని కదా అందరికీ కోపం. వారానికోటి ఇచ్చే బదులు రెండు పత్రికలిస్తే బాగుంటుంది కదాని..." వెళ్లిపోయాడు కుర్రాడు.

హైదర్ అలీ టేబిల్‌ను గట్టిగా బాదాడు.

"అవున్సార్ మనం 'అర్థ వారపత్రిక' వేస్తే ... ప్రపంచంలోనే ఇలాంటి పత్రిక లేదు కదా..."

గుణశేఖరరావు బట్టతల మీద అధితాళం వేస్తూ ఆలోచిస్తున్నాడు.

"ఇదేదో బాగున్నట్టే ఉందే. ప్రతి బుధవారం, ఆదివారం విడుదల చేద్దాం."

రవిచంద్ర, తను ఈ పత్రికకు సంపాదకుడినని గుర్తొచ్చి కల గజేసుకున్నాడు.

"సరే. అలాగే కొన్ని కొత్త శీర్షికలు ప్రారంభిస్తేబాగుంటుందండి..."

గుణశేఖర్‌రావు బట్టతలపై ఆదితాళం అట్టతాళంగా మారింది.

"ఊ... ఆ శీర్షికలేమిటో?"

"రేపటికి జాబితా తయారుచేసి మీకు చూపిస్తా, సరేనా..."

5

మర్నాటి రోజు, రవిచంద్ర మానసికంగా జుట్టు పీక్కుంటున్నాడు. ఆయనకు తోచిన కొత్తశీర్షికలలో చెత్తబుట్ట నిండిపోయింది. మరో అర గంటలో ఎం.డి గుణశేఖరరావు, జి.ఎం. వీరభద్రమూర్తి తనను పిలుస్తారు. ఏం చెప్పాలి?...

"... ఈ ఒక్కటీ చెప్పండి చాలు" ప్రూఫ్‌రీడర్ అరుణాచలం గొంతు వినిపించి తలెత్తి చూశాడు.

అరుణాచలం సబ్ ఎడిటర్ మురళి చెవిదగ్గర నిలబడి అరు స్తున్నాడు.

"చదువుతాను వినండి. 'ఐసీ ఆమె చాలా బ్యాడ్ ఉమెన్ అన్ ప్రొఫెసి ఫీమేల్... ఆమెతో ఐ డోన్ట్‌వాంట్ ఎనీ రిలేషన్స్'... ఇది కరెక్టేనాండీ..."

మురళి తలూపాడు.

"ఆ కరెక్ట్. జాగ్రత్త. తప్పులు వస్తే బాగుండదు. అతనసలే చాలా పెద్ద రచయిత."

అరుణాచలం గబగబా ఇంకో పేజీ తిప్పాడు.

"ఉండుండండి. అప్పుడే అయిపోలేదు. ఆ... ఇదే ...'యూ థింక్ ఐయామ్ స్టుపిడ్? యూ థింక్ ఐకాన్ట్ కిల్ ఎనీవన్? దెన్ యూ హావ్ అనెదర్ థింక్ కమింగ్ ... ఈ థింకులేమిటండీ... దిక్కు మాలిన సంత..."

మురళి చేయి ఎత్తి, "ఆగు..." అన్నాడు. "యూ హావ్ అనెదర్

థాట్ కమింగ్' అనుండాలి. థింక్ కాదు..."

"ఈ సారి నువ్వే అగు" రవిచంద్ర కలగజేసుకున్నాడు." అతను చాలా పెద్ద రచయిత అవి చెప్తూ కరెక్ట్ చేస్తావేం? ఆయన 'థింక్' అంటే 'థింక్'. 'థాట్' అని నువ్వు మార్చాల్సిన పనిలేదు. 'థాట్' అని ఆయన అనుకుని వుంటే అలాగే రాసివుండేవాడు..."

మురళి భుజాలెగరేశాడు. "ఎడిటర్‌గారు చెప్పారుగా. ఇక వెళ్లండి."

వీళ్ల సంభాషణ వింటూండగా రవిచంద్రుడికి ఒక బ్రిల్లియంట్ ఆలోచన వచ్చింది.

"ఈ సీరియల్‌లో ఒక్కొక్క వారం ఎన్ని తెలుగు పదాలు ఉన్నాయో లెక్కపెట్టి అందరికంటే ముందు సంపాదకుడికి పంపిన వారికి రూ.116లు బహుమతి" అని కాయితం మీద రాసుకున్నాడు. కొత్త శీర్షికలకు ఇది నాంది పలికింది.

మరో పావుగంటలో అపరిమితమైన ఆత్మవిశ్వాసంతో సంపాదకుడు రవిచంద్ర తన ఎం.డి, జి.ఎంలకు ఎదురుగా కూర్చున్నాడు.

"ఊ.. ఏవీ కొత్త శీర్షికలు?" గుణశేఖరరావు అడిగాడు.

"చెప్తున్నాను సర్" కాగితాలు సవరించుకున్నాడు. రవిచంద్ర. "ఇ మొదటిది. మీరు మొట్టమొదటిసారి ఎప్పుడు ఏడ్చారు?" అంటే పుట్టగానే కాదన్నమాట. కొస్త బుద్ధి వచ్చాక..."

సబ్ ఎడిటర్ హైదర్ అలీ సంపాదకుడికేసి మెచ్చుకోలుగా చూశాడు.

"చాలా బాగుంది సార్ కరుణరసం జాలువారే శీర్షిక. మన ఆది కావ్యం కరుణరస ప్రధానము కదా."

మన ఆదికావ్యం ఏదో తెలిసి ఎం.డిగారు ఈ శీర్షికను ఒప్పుకుంటేనే మంచిదని అనుకున్నాడు.

"ఊ.. ఇక రెండోది?"

"మీరు ఎలాంటి భర్తలేక భార్య కావాలనుకున్నారు? ఎలాంటి వారు లభించారు?" ఇది కూడా వినూత్న శీర్షికంటే. ఇంతవరకూ ఎవరూ పెట్టలేదు..."

ఎం.డి 'ఓకే'. అనేలోగా మురళి కలుగజేసుకున్నాడు.

"ఓ చిన్న అభ్యంతరం సర్. దీనివల్ల గృహచ్ఛిద్రాలు గట్రా.... అంటే ఆయా భార్యలకు, భర్తలకు మధ్య గొడవలు వస్తేనే.... ఎందుకంటే 'నేను ఊర్వశిని చేసుకోవాలనుకుంటే మంథర లభించింది' అని రాశాడనుకోండి. ఎక్కువగా జరిగేది అదే కదా. అప్పుడు ఆ భార్యకు కోపం వస్తే? భార్యాభర్తల మధ్య కలహం సృష్టించిన వాళ్లమౌతాం."

జి.ఎం. కంగారు పడ్డాడు.

"అవునవును.... నిజం .... ఘోరం.. పాపం"

రవిచంద్ర నవ్వాడు.

"ఆ విషయయం కూడా ఆలోచించాను. మన పత్రిక ద్వారా విడాకులిప్పించే ఏర్పాటుచేద్దాం. సిటీలో కెల్లా పేరుమోసిన లాయర్ ఈ శీర్షిక నిర్వహిస్తాడు. ఆ శీర్షిక వల్ల విడిపోదలుచుకున్నా భార్యాభర్తలు ఈ శీర్షికకు తమ ఫిర్యాదు రాస్తే చాలు. ఆయన తన స్వంత ఖర్చుమీద విడాకులిప్పిస్తాడు."

ఈ సమస్య ఇంత సులభంగా పరిష్కారమౌతున్నందుకు ఎం.డి, జి.ఎం. ఆనందించారు.

"శభాష్ అలా వుండాలి శీర్షికంటే. సమాజానికి మేలు చేయాలయ్యా పత్రికలు... ఎంతకీ సేల్స్ కోసం చూసుకునే పత్రికలు ఎక్కువ కాలం నిలబడవు. నేను మొదట్నుంచీ మొత్తుకుంటున్నది ఇలాంటి సామాజిక స్పృహ గురించే...." ఎం.డి. అన్నాడు.


రవిచంద్ర చటుక్కున వంగి, ఎం.డి పాదాలు కళ్లకద్దుకున్నాడు: అంతా మీ చలవ సర్."

ఎం.డి మనసులో బోల్డు ఆనందిస్తూ పైకి కసురుకున్నాడు.

"చాల్చాల్లేవయ్యా. తర్వాతి శీర్షిక చెప్పు."

రవిచంద్ర జారిపోయిన కళ్లద్దాలు సర్దుకున్నాడు.

"మరో కొత్త ప్రయోగం చేయాలనుకుంటున్నా సర్. మనం నవల




ముగింపు రాసేస్తాం. అంటే హీరో హీరోయిన్లను పెళ్లి అయిందనో, కాలేదనో, స్మగ్లర్ల ముఠా హీరోను చంపేసిందనో లేక హీరోయే వాళ్లను చంపేశాడనో రాస్తాం. ఆ ముగింపును బట్టి పాఠకులే నవల రాయాలి. అందరికంటే బాగా, ముగింపుకు చేరువగా ఎవరు రాస్తారో వాళ్ల కథను సీరియల్‌గా ప్రచురిస్తాం..."

మురళి చప్పట్లు కొట్టబోయిఆగాడు. "ముగింపు ముందే తెలిసిపోతే నవల రక్తికడుతుందంటారా?"

ఎం.డి 'ఈ సందేహం నాకు రాకపోయిందే' అని బాధపడ్డాడు.

రవిచంద్ర నవ్వాడు.

"నవలల ముగింపు గురించి మనం పాఠకులకు కొత్తగా చెప్పేదేమీ లేదు సార్. వాళ్లకన్నీ తెలుసు. మనం ఇలా ముగింపు ముందే ఇచ్చి సీరియల్ రాయిస్తున్నామంటే పాఠకుల తెలివితేటలపై మనకెంత గౌరవం ఉందో వాళ్లకు అర్థమవుతుంది. అదీగా, పాఠకులనే మనం రచయితలను చేస్తున్నాం. ఆ కృతజ్ఞత వాళ్లకుంటుంది కనుక, నవల చదువుతున్నప్పుడు ముగింపును మరిచిపోతారు."

పాఠకుల నాడి తెలిసిన తన సం దకుడిని చూస్తుంటే ముచ్చ
టేసింది ఎం.డి గుణశేఖరరావుకు.

"మరొకటుంది సర్. మన పత్రి కు దాదాపు అందరూ మహా
రచయితలే సీరియల్స్ రాస్తున్నారు. య ఇంగ్లీషులో తెలుగు నవల
రాయడమనే వినూత్న ప్రక్రియ కని ష్టారు కనుక, దీని ఆధారంగా
కొత్త శీర్షిక కనిపెట్టాను. ఒక్కొక్క వార ఆయా సీరియల్స్‌లో తెలుగు
పదాలు ఎన్ని వున్నాయో సరిగ్గా లెక పెట్టి అందరికంటే ముందు
పంపే పాఠకుడికి 116 రూపాయి బహుమతి ఇద్దాం........

ఎం.డి ఉలిక్కిపడ్డాడు.

"డబ్బులివ్వాలా?"

"కొంచెం.... అదివారం సంచికలో మాత్రమే...." రవిచంద్ర అను
యంగా అన్నాడు.

"కొంతైనా ఖర్చుచేయకపోతే సే ్ల పెరగవండీ" జి.ఎం. వీర
భద్రమూర్తి అన్నాడు. ఎం.డి. ఒప్పు కతప్పలేదు.

'మ్యావ్..మ్యావ్..మ్యావ్..' నవల రాసాడంట.. పిల్లి
పిల్లుల మీద మాట్లాడుకుంటున్నా
భాషలో..ఎడిటరూ..రైటర కూడదని..
రు..సబ్జెక్టు ఎవడికీ తె

## 6

'ఝుంఝూమారుతం' అర్థ వారప కక్రమేపీ సంచలనం సృష్టిం
చడం ప్రారంభించింది. 'మీరు మొదట ారి ఎప్పుడు ఏడ్చారు?' అన్న
శీర్షికలో ఆ పాఠకులు కన్నీళ్లు కార ున్న ఫోటో కూడా ప్రచురిం
చడంతో ఈ శీర్షిక విశేష ప్రజాదరణ ందింది. సైడ్‌పోజులో కన్నీళ్లు
కారుస్తున్న ఒకరిద్దరు అమ్మాయిల ఫ ోలుచూసి సినిమా నిర్మాతలు
స్క్రీన్ టెస్టుకు పిలిపించడం కూ జరిగింది.

'మా అంతానికి మీ ఆరంభం' ంరియల్ నవలా శీర్షిక), 'మీ
రోగం కుదురుస్తాం' (డాక్టర్ సలహాలు 'ఏదీ..... మరో సారి ఏడవండి',
'మీ వివాహం, మీ ప్రారబ్ధం' శీర్షిక ం తక్కిన పత్రికల సేల్స్‌ను
బాగా దెబ్బతీశాయి.

ఎవర్నయినా ఓడించడం చేతక పోతే వాళ్లని అనుసరించమ
న్నారు పెద్దలు. తక్కిన పత్రికలు ఆ ప చేశాయి. 'ఝుంఝూమారుతం'
ప్రవేశపెట్టిన శీర్షికలన్నిటినీ కాస్త అ ా ఇటూగా దాదాపు అన్ని వార

పత్రికలూ ప్రారంభించాయి. 'ఝుంఝూ మారుతానికి' తక్కిన వాటికీ పార్థ్య తేడా తగ్గిపోవడంతో 'ఏ రాయైతేనేం పళ్లూడగొట్టుకోడానిక'న్న ఫిలాసఫీని జీర్ణించుకున్న పాఠకులు 'ఝుంఝూమారుతం'పై ప్రత్యేకాభిమానాన్ని వదిలేసి,దొరి న పత్రిక చదవడం మొదలుపెట్టారు.

ఎం.డి గుణశేఖరరావుకు నిద్రపట్టడం మానేసింది. తిండి సయించడం మానేసింది. ఒక రోజు తెల్లవారు ఝామున మూడు గంటల దాకా సంపాదకవర్గంతో సుదీర్ఘ చర్చలు జరిపాడు.

ఎట్టకేలకు సబ్ ఎడిటర్ హైదర్ అలీకి ఓ ఆలోచన వచ్చింది. రవిచంద్ర చెవిలో గుసగుసలాడాడు. రవిచంద్ర గుణశేఖరరావు చెవిలో గుసగుసలాడాడు. గుణశేఖరరావు వీరభద్రమూర్తి చెవిలో గుసగుసలాడాడు. మళ్లీ హైదర్ అలీ మురళి చెవిలో గుసగుసలాడాడు. తెల్లారేసరికి అందరి చెవులూ ఎర్రబడ్డాయి. బడితే బడ్డాయి కానీ ఓ ప్లాన్ రూపుదిద్దుకుంది.

## 7

మరునాటి వారం సంచలన రచయితతో సంపాదకుడు రవిచంద్ర ఇంటర్వ్యూ ప్రచురింపబడింది. ఇలాంటి ఇంటర్వ్యూ ఆంధ్ర సాహిత్యంలోనే కనీ వినీ ఎరుగనిదని సంపాదకుడు హామీ ఇచ్చాడు. అట్టమీద సంచలన రచయిత ఫోటో, మొదటి పేజీలో 'లోపలి పేజీల్లో సంచలనాత్మక ఇంటర్వ్యూ' అనే ఫుల్ పేజీ ప్రకటన తర్వాత సెంటర్ స్ప్రెడ్‌లో ఇంటర్వ్యూ అవతరించింది. సెంటర్ స్ప్రెడ్‌లో రచయిత ఫోటో (రకరకాల ఫోజుల్లో) ఉంది. ఆంధ్ర పాఠకులను ఉర్రూతలూగిస్తున్న ఈ రచయిత కాఫీ తాగుతూ, అన్నం నోట్లో పెట్టుకుంటూ, లుంగీ, బనీన్‌తో మంచంపైన అలవోకగా పడుకుని, బుక్‌రాక్ ముందు వయ్యారంగా నించుని, పాఠకుల ఉత్తరాల గుట్టలు ఒంటిమీద పడేసుకుని, చక్క చక్కని పోజుల్లో ఫోటోలు తీసుకున్నాడు. ఈ ఫోటోలు వస్తాయని 'ఝుంఝూమారుతం' నాకు ముందుగానే దినపత్రికల్లో వ్యాపార ప్రకటనలు వేయించుకున్నందు వల్ల, పాఠకులు ఎగబడి కొనుక్కున్నారు.

ఇంటర్వ్యూకు ముందే తాటికాయంత అక్షరాలతో 'వచ్చేవారం ఇదే చోట ఇదే రచయిత గురించి ఒక సంచలనాత్మక వార్తకై ఎదురుచూడండి' అనే ప్రకటన ఉంది. పాఠకులు దాన్ని మనసులో దాచేసుకుని ఇంటర్వ్యూను పదేపదే చదివారు. ఇదే ఇంటర్వ్యూ:

ప్రశ్న: మీరు నవలా రచనకు ముందు ఏవైనా ఇంగ్లీషు నవలలు చదువుతారా?

జవాబు: నిజం చెప్పాలంటే నేను ఏదీ చదవను. చదివేమనుకోండి ఒరిజనాల్టీ పోతుందన్న మాట.... అందుకే నేను రాసినవి కూడా నేను చదవను. అంత ఒరిజనల్ రైటర్ని.

ప్రశ్న: మీ పాత్రలన్నీ ఇంతకు ముందు మనకి బాగా తెలిసినట్టే ఉంటాయి కదా... అవి ఇంగ్లీషు నవలల్నుంచి తీసుకున్న బాపతా?

జవాబు: అదే మన స్పెషాలిటీ .... మనం ఒరిజనల్ రైటర్స్

కదా. పాత్రలన్నీ ఒరిజనల్‌గా ఉంటాయి.

ప్రశ్న: అంటే పాత్రల్ని జీవితంలోంచి తీసుకుంటున్నారా?

జవాబు: ఛీ. అది చాలా తెలివి తక్కువ పని. ఒరిజనల్ రైటర్స్ పాత్రల్ని జీవితంలోంచి తీసుకోరు.

ప్రశ్న: మరెలాగా? పూర్తి కల్పితంగా.

జవాబు: అది మరీ ఫూలిష్‌నెస్. నా రాజశేఖరం, ద్విపద, గుణద, ఏలేశ్వర్, మృగివ్... వీళ్లంతా సూపర్ హిట్టయ్యారు కదా. వాళ్లని ఎక్కణ్ణుంచి తీసుకున్నానో తెలుసా? సినిమాల్నుంచి.. అందుకే అంత ఒరిజనల్‌గా ఉంటాయి.

ప్రశ్న: మీ నవలల్లో ఎక్కువ ఇంగ్లీషు ఉంటుంది కదా... మొత్తం నవల ఇంగ్లీషులో రాస్తే పోలా? మధ్యలో అక్కడక్కడా తెలుగెందుకూ?

జవాబు: మీ ఐడియా చాలా బాగుంది. కానీ మనకు ఇంగ్లీషు రాదని మా అనుమానం కదా. తెలుగు నవల అయితే తెలుగురాని దగ్గర ఇంగ్లీషు, ఇంగ్లీషురాని దగ్గర తెలుగు, రెండూరాని దగ్గర కూడా ఇంగ్లీషూ రాస్తుంటాను... నా అభిమాన పాఠకులకు కూడా ఇంగ్లీషూ తెలుగూ రాకపోవడం నా గుడ్‌లక్. అదీ గాక, దేవుడి దయవల్ల నాకు రానిభాషలో కూడా రాయగలిగిన 'కెపాసిటీ' ఉంది. అదీ మన ఒరిజనాల్టీ...

ప్రశ్న: అయినప్పుడు ఇంగ్లీషులో ట్రై చేయొచ్చుకదా.....

జవాబు: ఒచ్చుగానీ... ఆ నవల ఇంగ్లీషులో ఇంతకు ముందే వొచ్చేసి ఉంటుందిగా...

ప్రశ్న: ఇంగ్లీషు నవలలు చదవనని, ఒరిజనల్ రైటర్నని, ఇందాక వినిపించినట్టనిపించింది...?

జవాబు: నవలలు చదవనన్నాను గానీ వీడియో సినిమాలు చూడనన్నానా? భలే వారండీ. ఇంగ్లీషు వీడియో సినిమాలన్నీ నవలలే కదా... రాత్రి రెండు దాకా వీడియో చూస్తాను. తెల్లారగట్ల అంటే ఎర్లీ మార్నింగ్ నవల రాస్తాను.

ప్రశ్న: తోటి కమర్షియల్ రచయితల మీద మీ అభిప్రాయం?

జవాబు: సదభిప్రాయమేగానండీ...వాళ్లంతా కాపీకొట్లండీ. ఇంగ్లీషు నవలలు ముందెట్టుకుని రాస్తారు. పైగా నాతో తామంతా ఈక్వల్ అనుకుంటారు. ఎలాగౌతారండీ? మీరే చెప్పండి ఇంగ్లీషు వీడియోలు చూసేవాళ్లూ, నవలలు చదివేవాళ్లూ ఏనాటికైనా ఈక్వల్ అవుతారా? ఎ, బి, సి, డి వచ్చిన ఎల్‌కేజి పిల్లాడు కూడా నవల చదవగలడు. అదేం గొప్ప?

ప్రశ్న: మీ నవలలు సినిమాలుగా వచ్చినప్పుడు మీరెలా ఫీలవుతారు?

జవాబు: ఇంగ్లీషు సినిమా రెండో సారి చూస్తున్నట్టు ఫీలవుతా.

## 8

అమోఘమూ, అసాధారణమూ అయిన ఈ ఇంటర్వ్యూ తోటి రచయితలు కడుపులు మండించింది 'సంచలన రచయిత' ఆనందానికి పట్టపగ్గాల్లేవు. మండుతున్న కడుపులతోనే తోటి రచయితలు, తోటి పత్రికలు ఏం చేద్దామా అని ఆలోచిస్తున్నారు. 'వచ్చే వారం ఇదే చోట ఈ రచయితకు సంబంధించిన సంచలన వార్త' వేస్తామన్న ప్రకటన వారిని మరీ కలవరపెట్టింది. రెండు పేరుమోసిన వార పత్రికల మేనేజింగ్ డైరెక్టర్‌లు, ముగ్గురు పేరుమోసిన వర్ధమాన రచయితలు కూడబలుక్కున్నారు. అందరూ కలిసి ఈ ఇంటర్వ్యూ వచ్చిన రెండు రోజులకి 'సంచలన రచయిత' ఇంటికి వెళ్లారు.

పొద్దున్న 8 గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు ఆయనను పొగిడారు. ఆయన ఇంట్లో దాచుకున్న స్కాచ్ విస్కీని యథాశక్తి తాగి, ఆయనకు ఓ రెండు పెగ్‌లు ఎక్కువపోసి సంస్కృతాంగ్లాంధ్ర తమిళ కన్నడ భాషల్లో పొగిడారు. సంచలన రచయిత బరువు రెట్టింపయింది. ఛాతీ విరుచుకున్నాడు.

"అప్పుడే ఏం చూశారు? వచ్చే వారం చూడండి."

ఈ వాక్యం కోసమే కాచుకూర్చున్న 'ఎం.డి, రచయితల సంఘం'



ఒక్క సారిగా కుర్చీల్లో ముందుకు వంగింది. కొంచెం ఎక్కువ తాగిన వాళ్లు కిందపడిపోగా, తక్కిన వారు లేపి కూర్చోబెట్టారు. అప్పుడన్నాడు సంచలన రచయిత.

"నాకోసం 'ఝంఝామారుతం' ఎడిటర్ అమెరికాలో వెలువడిన తాజా ఇంగ్లీషు నవల తెప్పిస్తున్నాడు" గొంతు తగ్గించాడు 'సం.ర'. "ఇది ప్రఘాఢం రహస్యం. ఎవరికీ చెప్పొద్దు. ఏం? కుళ్లుకుని ఛస్తారు.. ఈ నవల ఇంకా ఇండియా మార్కెట్‌లో రాలేదు... శుక్రవారం పుస్తకం వచ్చేస్తుంది... నాకు చదవడం రాదు.. ఐ మీన్.... చదివే అలవాటులేదు కదా. ఎడిటర్ రవిచంద్ర చదివి చెప్తాడు... ఆ పైవారం నుంచీ హ్హ హ్హ హ్హ! తెలుగు భాషా... షా... సాహిత్యంలో కనీవినీ ఎరుగని... నవల........" వెక్కిళ్లొచ్చి ఆగిపోయాడు 'సం.ర'.

మత్తు వదిలిపోయింది ఎం.డి రచయితల సంఘానికి ఓ అరగంట బతిమిలాడి, పొగిడి, కుదిపి, మంచినీళ్లూ, మజ్జిగా తాగించి సం.ర.ను లేపారు. శుక్రవారం ఎన్ని గంటలకు ఎక్కడ నవల అందజేయబడుతుందో కనుక్కున్నారు.

ఆ ఆ ఆ ఆ ఆ ఆ

# 9

శుక్రవారం రాత్రి ఏడుగంటలు కావస్తో ది. 'ఝుంఝూమారుతం' ఎం.డి గుణశేఖరరావు ఇందిరాపార్కు గేట్ వ దనుంచుని పాప్‌కార్న్ పాకెట్‌ను నములుతున్నాడు. "సర్ ... సర్ ... కెట్ కట్ చేయలేదండీ కవర్ తెనేస్తున్నారండీ...." అమ్ముతున్న రాడు అరుస్తున్నా అయ నకు వినిపించడం లేదు. చేతిలో లావుపా పుస్తకం ఉన్న ప్లాస్టిక్ కవరుంది. చమటలు పడుతున్నాయి. త సంచలన రచయితకి పాప్‌కార్న్ కుర్రాడి దగ్గర ఉంటానని చె డో, చెరకురసం బండి దగ్గర ఉంటానని చెప్పాడో గుర్తురావడం మ. ఈ నవల మరొకరి కంటపడకుండా సం.ర.కు ఇచ్చేస్తే, రాత్రికి విచంద్ర అతని ఇంటికి వెళ్లి చదివి వినిపిస్తాడు. అదీ ప్లాను. ఈ ర యిత ఇంకా రాడేమిటి...? దూరంగా కప్పలాగెంతుకుంటూ మారు కారువస్తోంది. గుణశేఖర రావుకు ప్రాణం లేచి వచ్చింది. ఇంతలో చా నార్ చౌరస్తా వైపునుంచి



వస్తున్న ఒక ఎంబాసిడర్ మలుపు తిరిగి ర్కు దగ్గరకు వచ్చింది. మారుతి, ఎంబాసిడర్‌లు ఎదురెదురుగా న్నాయి. గెంతడం మర చిపోయిన కప్పలా మారుతి ఆగిపోయిం తన భారీ కాయానికి చేతుచాలక ఎంబాసిడర్ ఆగిపోయింది. రుతి తలుపు తీసుకుని, సంచలన రచయిత దిగాడు. ఎంబాసిడర్ త పులు తీసుకుని 'ఎం.డి., రచయితల సంఘం' దిగింది.

గుణశేఖరరావు సం.ర.కేసి స్పీడుగా వెళ్ల యాడు. ఎం.డి ఎక్స్ప్రెస్ టా సంఘం ఆయన వెంటబడింది. గుణశేఖర పుకు కుట్ర అర్థమైంది. మారుతికంటే అందంగా గెంతాడు. పుస్తక అందివ్వాల్సిన ఎం.డి. తనపైకి గెంతి కావలించుకోవడంతో తలు మూయబోతున్న సం.ర మళ్లీ కారులోకి పడిపోయాడు. ఎం.డి. కూ కారులోకి పడ్డాడు. కాని కాలు బయట ఉండిపోయింది. 'ఎం.డి., ర యితల సంఘం' 'ఇది వందింపగ వేళ' అనుకుంటూ గుణశేఖరర కుడికాలు పట్టుకులా గింది. సంఘంలో ఎం.డి.లు, రచయితలు ండు జట్లుగా విడిపోయి రచయితలు డ్రైవింగ్ సీటు వైపు నుంచి చే లు దూర్చడం ప్రారం భించారు. వాళ్లెందుకు చేతులు దూరుస్తు దీ అర్థంకాని 'సం.ర' కాస్సేపు ఓపిగ్గా అందరికీ షేక్‌హాండిచ్చాడు.

"కారు..... ...... చెయ్' గుణశేఖరరావు అరుస్తుంటే సం.ర.కు చికాకేసింది.

"తోటి రచయితలు నాతో కరచాలనం కోరుతున్నప్పుడు కారు స్టార్ట్ చెయ్యడం ఏం మర్యాదండీ? షేక్ హాండ్లు అయిపోనివ్వండి" అని కసురుకున్నాడు. ఇంతలో ఎవరో ఇద్దరు గుణశేఖరం కాళ్లు పట్టుకోవడం చూసి చాలా ముచ్చట పడ్డాడు 'సం.ర.'

"చూశారా మీకు బొత్తిగా కారుణ్యం లేదు గానీ, వాళ్లూ మీ పాదాభివందనం కోసం ఎంత కష్టపడుతున్నారో?. లాభం లేదు. ఇద్దరం దిగుదాం పదం. ఓ గంటసేపు షేక్‌హాండ్‌లు, పాదాభివందనాలు అయ్యాకే వెళ్దాం. తొందరేముందీ? నవల చదివేది రాత్రికి కదా" అన్నాడు సంచలన రచయిత.

గుణశేఖరరావుకు బోలెడు అశ్లీల పదాలుగుర్తొస్తున్నాయి. కానీ తమాయించుకున్నాడు. అడ్డంగా పడుకుని కాళ్లు కొట్టుకుంటున్న వాడల్లా సడెన్‌గా లేచి కూర్చున్నాడు. ఈ హటాత్పరిణామానికి పట్టు సడలిన ఎం.డి.లిద్దరూ ఆయన కాళ్లు వదిలేసి వెనక్కి పడిపోయారు. అదే సమయానికి చెరకురసం ముసలాడు, పాప్‌కార్న్ కుర్రాడు, పార్కు బయటచలిగాలి పీలుస్తున్న యువకులు అక్కడికి పరిగెట్టుకు వచ్చి, ఈలలు వేయడం మొదలెట్టారు. తననవలలో ఎప్పుడూ ఇంత చక్కటి దృశ్యం రాయనందుకు సంచలన రచయిత చింతిస్తుండగా, ఒక తోటిరచయిత చేయి విజయవంతంగా కారులోపలి ప్లాస్టిక్ కవర్‌ను పట్టుకుంది. మరక్షణం చేయి, దానివెంట చేయి తాలూకు తోటిరచయిత, ఆ వెనుక తక్కిన రచయితలు టాంక్‌బండ్ దిశగా పరుగు ప్రారంభించారు.

సంచలన రచయితకు బోలెడు ఆశ్చర్యం వేసింది. 'హన్నా, షేక్‌హాండ్ ఇవ్వలేదని ఇంతకోపమా?" అని ఆశ్చర్యపడుతూ కారు దిగాడు.

ఈలోగా వెల్లకిలా పడ్డ ఎం.డి.లు లేచి పాంట్లు దులుపుకుంటూ తలెత్తి చూసేసరికి తమ సంఘంలోని రచయితలు పారిపోతూ కనిపించారు.

"హేయ్! హేయ్! ఎందుకు పరిగెత్తుతున్నారు? మనకు కారుంది.

రచయితలు ఆగారు. వెంటనే వెనక్కి తిరిగారు. ఇందాకటి స్పీడు లోనే ఎంబాసిడర్ వైపుకు పరిగెట్టారు.

ఆ క్షణంలో 'ఝుంఝూ మారుతం' వీచింది. గుణశేఖరరావు అర క్షణంలో డ్రైవింగ్ సీట్లోకి జరిగాడు. మారుతి ఒక్క గెంతు గెంతింది. రచయితలు ఎంబాసిడర్ చేరుకునే లోగా మారుతి, వారికీ ఎంబాసిడర్‌కూ మధ్య రావడం, గుణశేఖరరావు ఒక రచయిత చేతిలోంచి ప్లాస్టిక్ కవర్ లాక్కోవడం జరిగాయి. 'సం.ర' జుట్టుపీక్కుంటూ తన కారు దగ్గరికి పరిగెత్తుకొచ్చాడు. తలుపుతీసి కూలబడి.

"ఏమిటీ దారుణం? ఏమిటా పుస్తకం?...." అని ప్రారంభించడం. గుణశేఖరరావుకు ఒళ్లు మండింది.

"నీ శ్రాద్ధం ఇంత కష్టపడి అమెరికా నుంచి నీకు పుస్తకం

తెచ్చిస్తే తోటి రచయితల పాల్టేస్తావా"

సం.ర నోరు వెళ్లబెట్టాడు. "అదా ంగతి? నేనింకా షేక్ హాండ నుకున్నా" అంటూ కారులో లేచి నిల డానికి ప్రయత్నించి, తల బొప్పికట్టి కూర్చున్నాడు, వీళ్లిద్దరి సం షణ పూర్తయ్యేలోగా ఎంబా సిడర్, ఈలలు వేసే కుర్రాళ్లు, తినుబం రాల బళ్లు మారుతికి అడ్డం వచ్చాయి(రు).

షంర గొంతు సవరించుకున్నాడు. "విశ్వాస ఘాతకులు! డర్టీ ఫెలోస్! నా నవలలు కాపీచేసి పేరు తె చ్చుకుని, నా నవలకే ఎసరు పెడ్తారా? నేను ఇవాళ రాస్తే వాళ్లు వచే ఏడాది దాన్ని చూసి రాసు కోవచ్చుగా? ఇంతలో తొందరదేనికీ?"

తోటి రచయితల్లో ఒకరు వేగంగా మారుతి దగ్గరకు వచ్చాడు. "ఏం కూశావ్! ఇంగ్లీషు కామిక్స్ ఎప్పుడైనా చదివావాని? విడి యోలు చూసి నవలలు రాసే నీకు అమెరికా నవలెందుకోయ్! ఏదీ.... మొదటి పేజీలో మొదటి వాక్యం చదువు చూద్దాం! తియ్ పుస్తకం"

"నేను తియ్యను. చేతనైతే నా నవల వ్రాక కాపీకొట్టుకోండి. అను మతి ఇస్తా."

మరో తోటిరచయిత వచ్చాడు. "కృతఘ్నుడా! అల్లప్పుడు అలిసైర్ మెక్లీన్ నవల్లో ఒక పేరాగ్రాఫుకు నేనర్థం చెబితే నువ్వు నీ నవల్లో వాడుకోలేదూ? షెర్రీ మోసన్ నా అభిమాన రచయిత అని ఒక వ్యాసంలో రాస్తే స్టెన్లీ గార్డ్నర్ అని దిద్దలేదూ?.. నీ కంటే నీ ఇంట్లో ఉండే బొచ్చుకుక్క నయం. నే నెప్పుడొచ్చినా మొరగదు, నీలాగ

గుణశేఖరరావు కలగజేసుకున్నాడు. 'హూష్.. ఇది నా పత్రిక కోసం నేను రాయించుకుంటున్న నవల. మీ గోలేమిటి మధ్య..?"

ఒక తోటి రచయిత అందుకున్నాడు. "అలాగైతే దాన్ని గొలుసు నవలగా రాయించొచ్చుగా? మాక్కూడా కాపీచేసే అవకాశం ఇవ్వొచ్చుగా_"

గుణశేఖరరావు నవ్వాడు.

"ఏ రచయితల ఆయుష్షు ఎంతకాలం? తొందరపడకండి. ఒకరి తర్వాత ఒకరు. మీకూ నేను దొంగనవలిచ్చే రోజు రాకపోదు....."

అతని మాట పూర్తికాక ముందే పోలీసు జీపు కనిపించింది. జనం ఎక్కడికక్కడ చెల్లాచెదరు కావడంతో, మారుతి హాయిగా వెళ్లిపోయింది.

10

మరునటి రోజు అన్ని దినపత్రికల్లోనూ తొలిపేజీలో బాక్సైటం వచ్చింది.

'ఝుంఝూమారుతం' పత్రికకు ప్రభుత్వ అవార్డు అనే శీర్షికతో ఈ వార్త పాఠకులను విశేషంగా ఆకర్షించింది. దానికింద వార్త ఇలా వుంది.

"కొత్తగా ప్రారంభమైనా, పత్రికా రంగంలో విశిష్టస్థానం సంపా దించుకున్న 'ఝుంఝూమారుతం' అర్థ వారపత్రికకు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. నిన్న రాత్రి నగరంలోని ఇందిరా పార్కు వద్ద ఈ పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ కేవలం ఒక సీరియల్ కోసం వీరోచితంగా పోరాడిన తీరు తనకెంతో నచ్చిందనీ, కేవలం కాగితం మీదే కాక, ఆచరణలో కూడా నవరసాలు సృష్టిం చినందుకు గుర్తింపుగా ఈ పత్రికకు అవార్డు ఇస్తున్నామనీ ముఖ్యమంత్రి చెప్పారు. ఆ సమయంలో ఈలలు వేసిన యువకులలో తమ మేనల్లుడు కూడా ఉన్నందువల్ల ఈ మహాద్భుత సన్నివేశం గురించి తమకు ప్రత్యక్ష సమాచారం అందిందనీ, పత్రికా రంగంలో కనీవినీ ఎరగని ఈ సాహసం తక్కిన పత్రికల ఎం.డి.లకూ, ఎడిటర్లకూ మార్గదర్శకమనీ ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక (అర్థ)వారపత్రికకు అవార్డు ఇవ్వడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా రానున్న ఆదివారం ముఖ్యమంత్రి తమ స్వగృహంలో 'ఝుంఝూమారుతం' మేనేజింగ్ డైరెక్టర్‌ను దుశ్శాలువతో సత్కరిస్తారు.

(సమాప్తం)

